విద్యార్థులకు స్పీక్, గ్రీన్ స్టార్ ఆధ్వర్యంలో బుక్స్, బ్యాగ్స్ పంపిణీ

విశాలాంధ్ర-పాడేరు : 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జి కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు స్పీక్, గ్రీన్ స్టార్ కంపెనీ ఆధ్వర్యంలో స్పీక్ సేల్స్ అధికారి అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాగ్స్, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి స్థాయిలోకి ఎదగాలని పాఠశాలకు, విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీక్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీ లక్ష్మీ మోదమాంబ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ సి హెచ్ వి వి మోహన్ బాబు, పాఠశాల హెచ్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లోయలోకి దూసుకెళ్లిన కారు

ఇరువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-జీ కే వీధి : మండలంలోని పెదవలస పంచాయతీ రంపుల ఘాట్ లో తెలంగాణకు చెందిన వాహనం అతివేగంగా వెళ్లి లోయలోకి దూసుకొపోయింది. .నూతనంగా నేషనల్ ఎన్ హెచ్ హైవే రోడ్డు నిర్మాణంలో ఉన్న ఘాటీ రోడ్డులో అతివేగంగా వెళ్లడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.కారులో ఇద్దరు ప్రయాణిస్తున్నరని తెలంగాణ ప్రాంతానికి చెందినవారని ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయినీ, క్షతగాత్రులు ప్రాథమిక చికిత్స నిమిత్తం కోసం మైదానప్రాంత ఆసుపత్రి కి వెళ్లారని సమాచారం.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

పలు రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర- రాజవొమ్మంగి... జెండవందనం స్వీకరించేందుకు రాజవొమ్మంగి వచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరిశాదేవి మండలంలో పలు రోడ్ల ప్రారంభానికి శంఖుస్థాపన చేశారు. రాజవొమ్మంగి, వట్టిగెడ్డ, ఎర్రంపాడు గ్రామాలకు, సిసి రోడ్లు, చిన్నయ్యపాలెం, సింగంపల్లి బిటిరోడ్డు, ఏబీ కొలని, వనకరాయి గ్రామాల మధ్య గ్రావెల్ రోడ్డు నిర్మనాలు,కోటి 20 లక్షల రూపాయలతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, అధికారులు ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సన్మానించిన కలెక్టర్, జేసీ, ఎస్పీ, పీఓ

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఏ. ఎన్. దినేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలం రాఖీ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. పోలీసులు కళ్లకు గంతలు కట్టుకుని చేసిన ఆయుధ ప్రదర్శన అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా 22 పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించారు. పాడేరు కెజిబివి పాఠశాల, ఎపి ఆర్ బాలికలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చేసిన నృత ప్రదర్శన చెడువ్యసనాలు, డ్రగ్స్ వినియోగం అరికట్టాలని చేసిన ప్రదర్శనలు ఆకుట్టకున్నారు. డిగ్రీ కళా శాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ స్టేజి మీదకు పిలిచి అభినందించారు. డోలీ మోతల నివారణ, ఆసుపత్రిలో సుఖ ప్రసవాలపై చేసిన ప్రదర్శన, ఐసిడి ఎస్ చిన్నారులు చేసిన ప్రదర్శనలు అక్టుకున్నాయి. పాడేరు ఇంగ్లీషు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వందే మాతరం గీతం, దేశ రక్షణ కోసం ఆర్మీ సైనికుల పోరాటాలపై చేసిన నృత్య ప్రదర్శనలు స్పూర్తిదాయకంగా నిలిచాయి. యోగ గురు శ్రీనివాస్ విద్యార్థులతో చేసిన యోగాసనాల ప్రదర్శన, గౌతమి స్కూలు, శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాల, కందమామిడి ఆశ్రమపాఠశాల, గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అద్భుతంగా సాగాయి. డిగ్రీ కళాశాల విద్యార్థులకు మొదటి బహుమతి సాంస్కృతి ప్రదర్శనలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి, పాడేరు కెజిబివి విద్యార్థులు ద్వితీయ బహుమతి, దిగుమోదాపుట్టు బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీ బహుమతులను సొంతం చేసుకున్నారు. మార్చ్ ఫాస్ట్ కుమ్మరి పుట్టు ఇ ఎం ఆర్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, పాడేరు ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, తలారి సింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు.

డిఆర్‌డిపి శకటానికి ప్రథమ స్థానం : శకటాల ప్రదర్శనలో డిఆర్‌డిఏ ప్రథమ స్థానం, ఐటిడి ఏ కాఫీ శకటం ద్వితీయ స్థానం, రవాణా శాఖ శకటం తృతీయ స్థానాన్ని పొందాయి. వ్యవసాయ శాఖ, డి.ఆర్.డి.ఏ, వైద్య ఆరోగ్య శాఖ, ఐటిడి ఏ కాఫీ, అగ్నిమాపక శాఖ, గిరిజన సహకార సంస్థ ప్రదర్శించారు. రవాణా శాఖలు శకటాలను, అనంతరం వివిద ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్సును జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏపిఓ వి.అభిషేక్ స్టాల్సును సందర్శించారు. ఐసిడి ఎస్ స్టాల్‌లో ఏర్పాటు చేసిన పోషక పదర్ధాలను అందరికి పంచి పెట్టారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, డి.ఆర్.డి.ఏ, గిరిజన సహకార సంస్థ, అటవీ శాఖ, ఐటిడి ఏ కాఫీ, టూరిజం, ఐసిడి ఎస్, వ్యవసాయ శాఖ, యూనియన్ బ్యాంకు, విద్యాశాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన స్టాల్సును సందర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండల రావు, ఇఇ డివిఆర్ఎం రాజు, డి ఆర్ డి ఏ పిడి మురళి, ఐసిడి ఎస్ పిడి పి.సూర్యల క్ష్మి, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కార్యాలయంలో...

పాడేరు : సీపీఐ అల్లూరి జిల్లా కార్యాలయం పాడేరులో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్ అధ్యక్షతన గురువారం 78వ పంద్రాగస్ట్ వేడుకలు అల్లూరి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారితో ఎంతో పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు, భగత్సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, శు భాస్ చంద్ర బోస్ వంటి నాయకులు పోరాటం ఫలితంగా, స్వతంత్ర్యం తెచ్చుకుని 78 సంవత్సరాలకు అడుగుపెట్టిన నేటికి మా గిరిజన జాతులకు న్యాయం జరగడం లేదన్నారు. జి.ఓ నెం.3 ను రద్దు చేసి ఇప్పటికి 3సంవత్సరాలు గడుస్తున్నా దాని గురించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పునరాలోచన చేయడం లేదని ప్రశ్నించారు. స్వాతంత్ర్య వేడుకలను స్మరించుకుని గిరిజన హక్కులు, చట్టాలు కాపాడే విధంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన గ్రామాలపై చొరవ తీసుకుని ప్రతి మారుమూల గిరిజన గ్రామాల్లోకి రోడ్డు, అంబులెన్సు సౌకర్యం కల్పించాలని, గిరిజన హక్కులు, చట్టాలు కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కె. రాధకృష్ణ, సిపిఐ మండల సెక్రటరీ చంటి, జిల్లా నాయకులు సింహాచలం, లత తదితరులు పాల్గొన్నారు.

జీ కే వీధి : గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో తసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను

ఘనంగా నిర్వహించారు.మొదటగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిఆర్పిఎఫ్ కమాండెంట్ మేఘన నాయర్, సిఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి ఆధ్వర్యంలో స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ కార్యక్రమం జరిపారు. తసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో తాసిల్దార్ ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎంపీడీవో సిఐ,ఎస్సై పాల్గొని స్వతంత్ర సమర యోధులను గుర్తు చేస్తూ వారి త్యాగాలను కొనియాడారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని రింతాడ, గూడెం కొత్తవీధి, మొండిగడ్డ పలు పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది, ప్రజల తో స్వతంత్ర దినోత్సవ సంబరాన్ని ఘనంగా జరుపుకున్నారు.

అంజలి శనివారం పంచాయతీకి స్వాతంత్ర్య ఫలాలేవి..?

స్వాతంత్ర్యం వచ్చి77 ఏళ్లు పూర్తయిన రహదారి, రవాణా సౌకర్యాలకు నోచుకోని పంచాయతీ
78వ స్వాతంత్ర్య వేడుకల్లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోతురాజు

విశాలాంధ్ర-చింతపల్లి : 78వ స్వాతంత్ర్య వేడుకలను అంజలి శనివారం పంచాయతీలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పంచాయితీలో సీపీఐ పార్టీకి చెందిన సర్పంచ్ పేట్ల రాజబాబు ఉన్నప్పటికీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సచివాలయ సిబ్బంది పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు పూర్తయి 78వ యాట అడుగుపెట్టినప్పటికీ పాలకుల నిర్దయ వలన నేటికీ అంజలీ శనివారం పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరాన ఉందన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ సిపిఐ పార్టీ అధికారంలో లేనందువలన ఈ పంచాయతీని పాలకులు విస్మరిస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ పంచాయతీని రహదారి సమస్య పట్టిపీడిస్తుందన్నారు. దానివలన రవాణా వ్యవస్థ లేకుండా పోయింద న్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమిలోనైనా తమ పంచాయతీ అభివృద్ధికి పాలకులు, అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ రాజుబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి అందరి సహకారం అవసరం

ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభావతి

విశాలాంధ్ర-చింతపల్లి : ఆసుపత్రి అభివృద్ధికి అందరి సహకారం అవసరమని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభావతి అన్నారు. పంద్రాగస్టును పురస్కరించుకుని స్థానిక ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా పాత్రికేయులతో సమావేశమైన ఆమె చింతపల్లి, మీది మండలాలకు పెద్ద దిక్కైన ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి పరచడంతో పాటు, వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రజల, పాత్రికేయుల సహకారం అవసరం అన్నారు. అందరి సహకారంతో ముందుకు వెళితేనే సత్ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కనుక ఆసుపత్రి అభివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) స్థానిక పాత్రికేయ బృందం కలిసి ఆమెకు ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ డైరీ ని అందించారు. ఆ డైరీలో పాత్రికేయులకు సంబంధించిన మొబైల్ నెంబర్లతో పాటు ఉత్తరాంధ్ర సమగ్ర రూపం ఉంటుందని, తమను సంప్రదించేందుకు మొబైల్ నెంబర్లు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఆమెకు పాత్రికేయులు వివరించారు.

కోడ్ నేపథ్యంలో 'మీకోసం' రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నేడు శుక్రవారం జరగబోయే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మీకోసం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మీకోసం కార్యక్రమం రద్దు చేసినందున ప్రజలు గమనించి ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ సూచించారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ రద్దు : ప్రతి మూడవ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లో నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల గ్రీవెన్స్ ను నేటి శుక్రవారం రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి నెల నుండి ప్రతి నెల మూడవ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లో ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

రావెళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాలకొండ : ప్రమాద బాధితునికి రావెళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు.గురువారం 78వభారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రావెళ్లఫౌండేషన్ వ్యవస్థాపకులు,రావెళ్ళ ఉదయ్ కుమార్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల విద్యుత్ షాక్ కారణంగా పాలకొండ మండలం గొట్టమంగళ పురంగ్రామ పంచాయతీ కార్యదర్శి కోరాడ పనిందర్ కు కాళ్ళు,చేతులు కోల్పోగా అతని కుటుంబానికి రూ.పది వేలు ఆర్థిక సహాయం అందచేశారు.విశాఖపట్నంలో మరొక పేద విద్యార్థినికి రూ.పది వేలు ఆర్థిక సహాయం అందచేశారుఈయన తో పాటు గోపి,జగన్నాదం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా జనసేన ప్రయత్నం

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా జనసేన పార్టీ ప్రయత్నం చేస్తుందని పార్వతీపురం నియోజకవర్గ జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్ ఆదాడ మోహన్ రావు అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ముందు ఉంటామన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించాలన్నారు. గతంలో అధికారంలో లేక పోయినప్పటికీ ప్రజా సమస్యల కోసం జన సైనికులు పోరాటం చేయడం జరిగిందన్నారు. అప్పటి పాలకులను అధికారులను జన సైనికులు సమస్యలపై ప్రశ్నించడం జరిగిందన్నారు. ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన ప్రజలు తమ సమస్యలు నేరుగా తమ కార్యాలయానికి తెలియజేయవచ్చు అన్నారు. తరతన భేదాలు లేక తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన చర్చించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిన్నింటి తులసీదాస్, రెడ్డి కరుణ, ఏ.దుర్గాప్రసాద్, పాటి శ్రీనివాసరావు, ఐటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో శ్రీనిధికి మొదటి స్థానం

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని వివిధ హైస్కూల్ విద్యార్థులు కు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎపి మోడల్ స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థిని నెల్లి.శ్రీనిధి మొదటి స్థానం సంపాదించుకున్నారు.సర్పంచ్ గార్ల సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రీనిధి కి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై వర్క్ షాప్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ఆగస్టు 19వ తేదీన పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో మధ్యాహ్నం 3గంటలకు "వర్క్‌షాప్" నిర్వహిస్తు న్నట్లు సామాజిక చైతన్య వేదిక ఉత్తరాంధ్ర కన్వీనర్ పి.రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ కార్య క్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు, న్యాయవాది డా.రమేష్‌రాజ్ పాల్గొంటారని తెలిపారు. వర్క్‌షాప్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల నేతలు హాజరు కావలసిందిగా రంజిత్ కుమార్ కోరారు.

స్వచ్ఛ సేవకులకు పౌర సన్మానం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెద బుడ్డిడి గ్రామంలో గ్రామ సర్పంచ్ సీమల సుజాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సర్పంచ్ సీమల సుజాత, ఎంపీటీసీ రేవల్ల జ్యోతిశ్రీ, గ్రామ కార్యదర్శి లక్ష్మణరావుల చేతుల మీదుగా స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో పనిచేస్తున్న సూపర్వైజర్, అంబాసిడర్లు పొగిరి శ్రీరామమూర్తి నాయుడు, తలచింతల గౌరవ, తలచింతల శ్రీనివాసరావులకు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కురుపాం : శివన్న పేట జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాల లో 1985-86 సంవత్సరం ఐదో తరగతి చదువుకున్నా విద్యార్థులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పాఠశాల అభివృద్ధికోసం ఉపాధ్యాయుడు మజ్జి ఉపేంద్ర ఆధ్వర్యంలో స్నేహితులు పద్నాలుగు వేలు రూపాయలు ప్రధానోపాధ్యాయులు టి.పాండుకు అంద జేశారు. ఈ మొత్తం పాఠశాల అవసరాలు కు వినియోగించాలని కోరారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-బెలగాం : ఏఐటియుసి కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్విఎస్ కుమార్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు, ఎఐటియుసి నాయకులు సింహాద్రి దుర్గారావు, శ్రీనివాస్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా

కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ పటంలో ప్రథమ స్థానంలో ఉండాలని, అందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలను నిజం చేయాలని అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్

కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యా రాణి జాతీయ జెండాను ఎగురవేసారు.

కురుపాం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కురుపాంలో ఘనంగా నిర్వహించారు.

ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో జడ్జి సౌమ్య జోస్పిన్, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమణమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చైర్మన్ సువ్వాన శ్రావణి, ఎపి మోడల్ స్కూల్‌లో చైర్మన్ గౌరి శంకర్, సరస్వతి విద్యా నికేతన్ లో కరస్పాండెంట్ నెల్లి శ్రీనివాస్, పోలీసు స్టేషన్‌లో ఎస్ ఐ షణ్ముఖ రావు ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఎన్ సత్యనారాయణ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అలాగే వివిధ సంస్థలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగంను గుర్తు చేసుకున్నారు.

పార్వతీపురం టౌన్: బిన్నత్వంలో ఏకత్వం భారతీయుల గొప్పతనం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. క్యాంప్ ఆఫీస్ వద్ద జెండా ఎగరవేసి వేడుకలు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం తహాసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలవద్ద జెండా ఎగుర వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా భారతావని స్వేచ్ఛ వాయువులు పీల్చుకుందని ఎమ్మెల్యే అన్నారు. ఎంతోమంది పోరాటాలు చేసి రక్తం చిందించి స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను

అర్పించారు. ఎంతోమంది త్యాగ ధనుల పోరాటాలతో సాదించుకున్న స్వాతంత్ర్యం వల్ల స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విజయ్ చంద్ర మున్సిపల్ చైర్ ర్సన్ బోను గౌరీశ్వరి, కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బాగంగా జాతీయ జెండాను ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి ఎగురవేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియసారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎస్బి, డిసిఆర్బి సిబ్బంది పాల్గొని జెండాకు వందనం చేసారు.ఈజెండావందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఓ. దిలీప్ కిరణ్, ఏఆర్&డిఎస్పీ ఎస్.వి.అప్పారావు, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణరావు, సిసిఎస్ సిఐ ఎం.అప్పారావు, డి.సి.ఆర్.బి సిఐ బి.ఎం. డి.ప్రసాదరావు, సోషల్ మీడియా,సైబర్ సెల్ సిఐ జిడి.బాబు, ఏఆర్ ఆర్ఐలు శ్రీరాములు, టి.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రాష్ట్రం హత్యారాజకీయాలకు నిలయంగా మారింది : మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రాష్ట్రం హత్య రాజకీయాలుకు నిలయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట పుణ్యమే మనం నేడు తీసుకుంటున్న స్వేచ్ఛా వాయువుల ఫలితం అని ప్రధానంగా జాతిపిత మహాత్మాగాంధీ అహింసా శాంతి మార్గంను ఎంచుకుని సమైక్య నినాదంతో ముందుకు సాగి మనకు ఈ స్వాతంత్ర్యం పుణ్యం అని తెలిపారు. ఆనాడు ఎన్నో పోరాటాలు సిపాయిల తిరుగుబాటు, జలియన్ వాలీబాగ్, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటి అనేక ఉద్యమాలు చేసి చివరికి బ్రిటిష్ వారు అహింసా మార్గానికి తలవంచక తప్పలేదు అని తెలిపారు. గత 5 ఏళ్ల కాలంలో మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించడమే కాకుండా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా ఎంతో ఘనంగా పరిపాలించడం జరిగిందని ఐతే దురదృష్టవశాత్తు కూటమి ప్రభుత్వం నేడు రాష్ట్రంలో కొలువు తీరిన 2నెలలకే రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనంలో పయనిస్తుందని, హింసా హత్య రాజకీయాలకు నేడు రాష్ట్రం నిలయంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జడ్పీటీసీలు మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, అలజంగి రవికుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, గుడివాడ నాగమణి, పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ ఎంపీపీలు సిద్ద జగన్నాధం, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన్యం కవి, రచయిత నూనె రమేష్‌కు కలెక్టర్ ప్రశంస

విశాలాంధ్ర-చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్న మన్యం కవి రచయిత నూనె రమేష్ ను అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసాపత్రం తో సత్కరించారు. వివరాల్లోకి వెళితే జూలై నెలలో సంబవించిన వరదల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు యన్ ఎస్ ఏస్ బృందం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ వారితోపాటు మూడురోజులు వరద ప్రభావిత ప్రాంతాల్లో వివిధ గ్రామాల్లో తిరిగి 600 పైగా కుటుంబాలకు టార్పాలిన్స్, దోమతేరలు పంచి, వరద బాధితులకు సహాయ పడినందుకు నూనె రమేష్ సేవలను గుర్తించి గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాడేరులో జరిగిన కార్యక్రమం లో ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా యస్ పి ,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్/బెలగాం : పార్వతీపురం జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర మహిళా,శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యా రాణి జాతీయ జెండాను ఎగురవేసారు. క్లూస్ టీమ్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు కార్యక్రమానికి హాజరైన ప్రజలలో ఉత్సాహాన్ని నిలిపింది.

స్టాల్స్ : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పశు

సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, జిల్లా విద్యాశాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, స్టేట్ బ్యాంక్ జిల్లా శాఖలు ఏర్పాట్లు చేసిన స్టాల్స్ ను రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అధ్యంతం ఆసక్తిగా తిలకించారు.

శకటాలు : వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి

శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖ, గిరిజనాభివృద్ధి శాఖ, రాష్ట్ర విపత్తులు, అగ్నిమాపక శాఖ ఏర్పాటు చేసిన అభివృద్ధి శకటాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, జిల్లా కలెక్టర్ తో కలిసి తిలకించారు. శకటాలలో మొదటి బహుమతి విద్యా శాఖ సొంతం చేసుకోగా, రెండవ బహుమతి జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, మూడవ బహుమతి గ్రామీణ నీటి పారుదల శాఖ సొంతం చేసుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు : స్వాగత నృత్యం ఠాగూర్ మున్సిపల్ ప్రభుత్వ బాలిక పాఠశాల నమో భారతంబే ప్రదర్శన, కొమరాడ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పాడుదామా స్వేచ్ఛాగీతం, భామిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం దింసా నృత్యం, పార్వతీపురం డా. డివిఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు మన్యం డాన్స్ పెర్ఫార్మన్స్, గరుగుబిల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పిరిమిడ్ దిల్ సే ఇండియా డాన్స్, సీతానగరం మండలం, జోగింపేట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు సంఘటనం ఒక యజ్ఞం నృత్యాలును ఆహుతులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన ఠాగూర్ పాఠశాల, కొమరాడ, గరుగుబిల్లి, కేజీబీవి పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, పార్వతీపురం, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, వి. వెంకటరమణ, అదనపు ఎస్పీ డా. ఓ. దిలీప్ కిరణ్, ఎఎస్పీ సునీల్ షరోన్, పాలకొండ డిఎస్పీ జివి కృష్ణారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పక్కి రవీంద్ర, ఆకుల రాజు వ్యాఖ్యతలుగా వ్యవహరించారు.

సీతంపేట : ఐటిడిఏలో 78వ స్వతంత్ర దినోత్సవం

వేడుకల్లో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొని జండా వందనం చేశారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి వారి సేవలను స్మరించుకున్నారు, అనంతరం ఐటీడీఏలో ఏర్పాటు చేసిన హర్‌గర్ తిరంగ్ ఫోటోషూట్ వద్ద నిలబడి వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు, ఐటీడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విద్యార్థులు పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం ద్వారా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు, గిరిజన అభివృద్ధికి ఐటిడిఏ అధికారులు అంతా సహకరించాలన్నారు, అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం, పంచాయితీ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సవ్వడ అక్షర బ్రహ్మ దేవాలయం, తాసిల్దార్ కార్యాలయం వద్ద జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ చినబాబు, డిడి అన్నదొరై, డిప్యూటీవో నారాయుడు, సవర తోట ముఖలింగం, తేజవతి, ప్రసాదు, పవన్, గండి రామనాయుడు, ఎస్ మాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములు నాయుడు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి బాబ్జి, ఎంపీడీవో కుమార్ వర్మ, పరిపాలన అధికారి ప్రసాద్, ఎంఈఓలు సూర్యదేముడు, వెంకటరమణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ భాను, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాములమ్మ డిప్యూటీ తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఉషారాణి, పావని, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దాలినాయుడు, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ జగన్మోహనరావు, పశు వైద్య కార్యాలయంలో ఏడి డాక్టర్ దీనకుమార్, నిడగల్లు పశువైద్య కేంద్రంలో డాక్టర్ ఎస్.రామారావు, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

వైద్యులు రాధాకాంత్, జోగంపేట ప్రతిభ కళాశాలలో ప్రిన్సిపాల్ ధర్మరాజు, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ మధు, కేజీబీవీలో ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, వెలుగు కార్యాలయంలో ఏపిఎం శ్రీరాములునాయుడు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎమ్ ప్రసన్నలక్ష్మి, మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఓలేటి తవిటి నాయుడు, నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మనోజ్, బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రామకృష్ణ, గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మూడడ్ల శంకరరావు, జగ్గునాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం జి.వెంకటరమణల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యాకమిటీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు పాల్గొని జెండాను ఎగురవేశారు. గెడ్డలుప్పి కూడలిలో ఉన్న కృషి స్కూల్లో కరస్పాండెంట్ ద్వారపరెడ్డి శ్రీనివాసరావు, హెూలీ క్రాస్ స్కూల్లో ప్రిన్సిపాల్ సిస్టర్ నీలిమా గ్రేస్ బీలోంగ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో విద్యా కమిటీ చైర్మన్లు జెండాను ఎగరవేయగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెదభోగిలి మేజర్ పంచాయతీలో జెండా వందనం కార్యక్రమంలో సర్పంచ్ తేరేజమ్మగరికయ్య, ఉప సర్పంచ్ కె.అరవింద్, టీడీపి నాయకులు సాల హరి, దామినేని భాను ప్రసాద్, సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, రాంబాబు, సెక్రటరీలు రమేష్, సుధారాణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. 35గ్రామ పంచాయతీలో, 21గ్రామ సచివాలయంలో సర్పంచులు జెండాను ఎగురవేశారు. అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, చినభోగిలి గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారి అవార్డులు అందుకున్న మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, వెలుగు ఏపిఎం శ్రీరాములనాయుడులను ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా శాఖల సిబ్బంది అభినందనలు తెలిపారు.

పాచిపెంట : పలు ప్రభుత్వ కార్యాలయలతో పాటు వైకాపా తెలుగుదేశం కార్యాలయాల ముందు మువ్వనల జెండాను

ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ డి రవి మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ ప్రమీల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు ప్రసాద్ బాబు వైకాపా కార్యాలయం వద్ద వైకాపా జిల్లా కార్యదర్శి డోల బాబ్జి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ నారాయణరావుతో పాటు పాలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు వద్ద 78వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత్ మాతాకీ జై అని నినాదాలు ఇచ్చి, పిల్లలకు స్వాతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనాన్ని గురించి చెబుతూ, తెల్లదొరలను తరిమి కొట్టిన భారత దేశ స్వాతంత్ర సమరయోధుల గొప్పతనాన్ని చాటారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బందితోపాటు పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం

సందర్భంగా మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఎమ్మెల్యే మిరియాల శిరిశాదేవి గిరిజన గురుకుల పాఠశాల,కళాశాలలో జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థుల నుండి వందనం స్వీకరించారు, స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో సర్పంచ్ గొల్లపూడి రమణి జెండాను ఎగురవేశారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,జనసేన నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు,

చింతపల్లి : అందరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే

ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, అదేవిధంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆయన పతాకావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బేతాళుడు, నాగభూషణం, ఆనంద్, రామకృష్ణ, సోమేశ్, అప్పారావు, మంగ్లు, రాములు, వెంకట్రావు, బాబ్జి, జన సైనికుడు కిముడు కృష్ణమూర్తి (పండు) తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : స్థానిక మజీద్ క్యూబాలో ముస్లిం కమిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతపల్లి ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా పతాకావిష్కరణ చేసిన ఆయన మాట్లాడుతూ 200 ఏళ్ల బ్రిటీష్ పాలకుల దాస్య శృంకలాల

నుంచి భారతీయులను విముక్తులను చేసేందుకు పోరాడి ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఫలితంగా నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తూ స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నామన్నారు. ప్రతి మతానికి ఏదో ఒక పర్వదినం ఉంటుందనీ, కానీ భారతీయులందరికీ ఉన్న ఏకైక పర్వదినం స్వాతంత్ర్య దినోత్సవమని, అటువంటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని మతసామరస్యానికి అతీతంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మజీద్ ఇమామ్, కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

చింతపల్లి : వీరుల త్యాగఫలితమే మనమనుభవిస్తున్న

స్వాతంత్ర్య ఫలమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు ఎం.విజయభారతి అన్నారు. కళాశాలలో నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈక్రమంలో ఆమె పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా క్రీడలు సాంస్కృతిక, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ పాత్రుడు, అధ్యాపకులు డాక్టర్ రమణ, రమణమూర్తి, నాయక్, డాక్టర్ కెజియా, జగదీష్ బాబు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బెలగాం : పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సైనికులు వంగపండు రాజేంద్రప్రసాద్, గంట త్రినాధనాయుడు, వంగపండు ప్రసాదరావులను గ్రామ సర్పంచ్ సవరపు తౌడమ్మ, ఎస్ఎంసి చైర్మన్ చుక్క రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని గౌరీ, ఎంపీటీసీ మండల సూర్య కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన యాండ్రాపు శోభారాణి, వాసిరెడ్డి ప్రసన్నలకు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, అమరపు సూర్యనారాయణ, ఆంగ్ల ఉపాధ్యాయులు మర్రాపు ఈశ్వరరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా గణితంలో వందకు వంద మార్కులు పొందిన నలుగురు విద్యార్థులకు, సాంఘిక శాస్త్రంలో వందకు వంద మార్కులు పొందిన ముగ్గురు విద్యార్థులు సూర్యనారాయణ, పిల్లి దావీదు, కొండేటి మహేష్ కుమార్‌లకు నగదు బహుమతి అందజేశారు. సమావేశ అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామపెద్దల సమక్షంలో బహుమతులు అందచేసినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మండల పకీరు నాయుడు యాండ్రాపు చినరామినాయుడు, బొంతాడ లక్ష్మి, వంగపండు శ్రీనివాసరావు, మంజు, శశిధర్ కుమార్, ఈశ్వరరావు, కృష్ణమూర్తి రామలింగస్వామి భవానీదేవి, ఇందిర, చుక్క ప్రసాదరావు, రవికిషోర్, జనార్ధనరావు, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెలగాం : శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.

జగదీష్ వందన సమర్పణ చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లలు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. జగదీష్, డీన్ రవి, సి బ్యాచ్ ఇంచార్జ్ గౌరీశ్వర్ రావు, ఇంకా ప్రైమరీ ఇంచార్జ్ సంధ్య గారు, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలత పాల్గొని పిల్లలకు దేశం గొప్పదనం మరియు కోసం అమరులైన వారి త్యాగాల గురించి తెలియచేశారు.

పార్వతీపురం : ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్‌లో భాగంగా

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఏర్పాటుచేసిన సిగ్నేచరు పాయింటు, సేల్ఫీ పాయింట్ వద్ద రాష్ట్ర మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యా రాణి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవరెడ్డి సంతకాలు చేసి సెల్ఫీ ఫోటో తీసుకున్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కురుపం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో అమరవీరులు తమ జీవితాన్ని, తమ ప్రాణాలను భారతదేశం కోసం త్యాగం చేశారు. వారందరి త్యాగఫలంతో నేడు మనం స్వతంత్ర దేశంలో స్వతంత్రులుగా బ్రతుకుతున్నాం. ఎన్నో పోరాటాలు చేసి దేశానికి స్వతంత్రం సాధించి పెట్టిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. లోవరాజు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, కె.మన్మధరావు, ఎస్ రమేష్, గంట జగన్నాథం, మహిళా సంఘాలు, విద్యార్థులు,

టిడిపి, జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెలగాం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్వతీపురం జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా జరిగాయి.

రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు జెండా ఆవిష్కరించి జెండాకు వందన సమర్పణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు కుల, మత, పేద, ధనిక వర్గ బేధాలు లేకుండా అందరికీ అందాలని, ఆ విధంగా అందరం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశం కోసం వారు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పిపి కిమిడి నాగార్జున, ఎపిపి గొర్లి వెంకటరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు రెడ్డి శశిభూషణ రావు, టి. జోగారావు, ఎం.వి రాఘవేంద్రరావు, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జి కె వీధి : స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా



మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం జరగాల్సిన వేడుకలకు సమయానికి ఎవరూ హాజరు కాకపోవడంతో ఎంపీడీవో ఒక్కరే జెండా ఆవిష్కరించారు. ఉదయం 8.30 గంటలకు రావలసిన సిబ్బంది ఆలస్యంగా రావడంతో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మిగిలినవారి కోసం వేచి చూడకుండా ఉన్న ఒక్క వ్యక్తితోనే జెండా ఆవిష్కరించారు. సమయపాలన పాటించి ఉన్న ఒక్క సిబ్బందితో జాతీయ జెండా ఎగురవేసి సమయపాలను గుర్తుచేసేలా వ్యవహరించడం చర్చనీయాంశం అయింది.

గంగవరం : తహసిల్దార్ కార్యాలయంలో బజాజ్

తహసిల్దార్ జి.ఆర్.భద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో, ఆటో యూనియన్ వర్కర్స్ కార్యాలయం వద్ద, హనుమాన్ జంక్షన్‌లో ఎస్సై రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సూపర్వైజర్ టి సత్యవతి, గ్రామ సచివాలయం వద్ద కార్యదర్శి కృష్ణస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో ఎంఈఓ(2) మల్లేశ్వరరావు, ఆర్ ఐ జిలాని, ఏఎస్ ఐ.రజాక్, సర్పంచ్ కలుముల అక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లిలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా

జరిగాయి. స్థానిక అటవీ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఆ శాఖ డివిజనల్ అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) సిహెచ్ సూర్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీర సాయిబాబు, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రామకృష్ణ, స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభావతి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ఏసిడిపిఓ రామలక్ష్మి, పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు, స్థానిక ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద సిబ్బంది, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం వద్ద సిఐ రాజు, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ రమేష్, అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఆయా అధికారులు పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమాలలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఎంఈఓ ప్రసాద్, ఆయా శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో

మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చి నేటికి 78 సంవత్సరాలు అయ్యిందని అందుకోసం స్వాతంత్ర్య పోరాటయోధుల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జియ్యమ్మవలసలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు సంతోష్ ను తన చాంబర్లో ఎంపిడిఓ పి. శ్రీనివాసరావుతో కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు డిప్యూటీ తాసిల్దార్ దీపకీర్, విఆర్వోలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ అవార్డు గ్రహీతలు వీరే....

గంగవరం... 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఉత్తమ సేవ పురస్కారాలు ప్రకటించింది. ఈ పురస్కారాలకు తాసిల్దార్ జి ఆర్ భద్రరావు, ఆర్ ఐ ఫయాజ్ భాష (జిలాని), తాసిల్దార్ కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్సురేష్, ఎం ఆర్ సి. సురేష్, పి దతమామిడి సురేష్, మండల పరిషత్ కార్యాలయ ఓఎస్. బాపిరాజు, పోలీస్ కానిస్టేబుల్జగదీష్, లక్కుండ వెటర్నరీ అసిస్టెంట్ బషీర్ బిబి, గంగవరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట గణేష్, అంగన్వాడీ కార్యకర్త రామయమ్మ, పి గార్లపాడు అంగన్వాడీ కార్యకర్త కలెక్టర్, సబ్ కలెక్టర్ ల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

ఉత్తమ సేవలకుగాను ఉత్తమ గుర్తింపు

జియ్యమ్మవలస : ప్రజల కోసం మంచి సేవలు చేయాలని సంకల్పించే మండలంలో పనిచేసే పదిమంది అధికారులు ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తమ అవార్డులను పొందేందుకు పిలుపు వచ్చింది వీరికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు మండలంలో చిన మేరంగి

సి.హెచ్.సి వైద్యాధికారి డా. లోక్ అభినయ స్వామినాయుడు, మండల విద్యాశాఖ అధికారి-2 ముదిలి శ్రీనివాసరావు, చినమేరంగి కాలేజీ హాస్టల్ వసతి గృహ సంక్షేమ అధికారిని ఎన్. సుభద్ర, ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ సహాయకులు ఎంసిహెచ్ సత్య ప్రసాద్, చినమేరంగి విఆర్ఓ కె. పద్మ, జూనియర్ కళాశాల కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ వి. గౌరీశంకర్రావు, చినమేరంగి సి.హెచ్.సి స్టాఫ్ నర్స్ ఎ శోభారాణి, కుదమ సచివాలయ విహెచ్ఎ ఎన్. గణేష్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిఆర్పి అంబేరు పోలినాయుడులకు ఉత్తమ ప్రశంసా పత్రాల మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా అందుకున్నారు. ఇదిలా ఉండగా విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మిడి పృథ్వీరాజ్ చేతుల మీదుగా ఉత్తమ ఎఈ గా మండలానికి చెందిన బడే శ్రీనివాస నాయుడు అవార్డు అందుకున్నారు. వీరిని ఆయా శాఖల అధికారులు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఉత్తమ

సేవలందించిన 28 మంది జిల్లా అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయగా వారికి గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలోరాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డిల చేతుల మీదగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రశంస పత్రాల పొందిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవరావు, పార్వతీపురం పాలకొండ ఆర్డీవోలు కే హేమలత, వివి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డిఎంఓ ఎల్ అశోక్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీరామ్మూర్తి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్లనాయక్, డిఎస్ఓ ఆర్. శివప్రసాద్, డ్వామా పిడి కె.రామచంద్రరావు, డి ఆర్ డి ఎ పిడి సత్యంనాయుడు, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ప్రసాదరావు, జిల్లా ఉద్యానవన శాఖఅధికారి వర ప్రసాద్, డిపిఆర్ఓ లోచర్ల రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం వి కరుణాకర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, జిల్లా ప్లానింగ్ అధికారి వీర్రాజు, జిల్లా ఇంజినీరింగ్ అధికారి డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ప్రభాకరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి గయాజుద్దీన్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యు. సాయి కుమార్, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా ప్రజారవాణా అధికారి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమశాఖ ఎస్ఈ శాంతేశ్వరరావు, ఈఈ ఎస్. సింహాచలం, పార్వతిపురం పురపాలక సంఘం కమిషనర్ కె.శ్రీనివాసరావు, జిల్లా పశు వైద్యాధికారి మన్మధరావు, గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ లున్నారు. వీరితో పాటు జిల్లా,పురపాలక,మండల, వార్డు,గ్రామ స్థాయిలో విశేష సేవలు అందించిన అన్నిశాఖలలో 327మంది ఎంపిక చేసి వారికి ఉత్తమ అధికారులుగా ప్రసంసా పత్రాలను అందజేసారు. ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక కూడా పాల్గొన్నారు.

సీతానగరం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పలగర శ్రీదేవి, గ్రామసర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ, యంపిటిసిలు సురగాల. గౌరీ బురిడి సూర్యనారాయణ, ఉపసర్పంచ్ కె.అరవింద్ గ్రామపెద్దలు సాలా హరిగోపాల్, బుడితి శ్రీను, ఇజ్జాడ రాంబాబు, సబ్బానశ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, ఆరిశెట్టి గోవిందరావు, శంకరరావులు పాల్గొన్నారని హెచ్ ఎం ఇళ్లా ప్రసన్న లక్ష్మి తెలిపారు. పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రతిభకనపరచిన మర్రాపు. హేమంత్ కుమార్ ,బంకురు లీలాప్రసన్న, తామరాపు హాసిని, గంటహైమవతిలకు నగదు బహుమతులు, మెమోంటోలతో దాతలు అయ్యగారి ఆనంద్ 5వేలు, చుక్క శ్రీనివాస్ (బిల్డర్) 10వేలు, గేదెల వెంకట్(అమెరికా) 10వేలు,జొన్నలగడ్డ జగదీష్ (ఇంజనీర్) 350 పెన్నుల సెట్లు, డాక్టరు ఏ ఉమ నాలుగు మెడల్స్, నాలుగు మెమోంటోలను అందించగా వాటిని అందజేసారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విశ్వేశ్వరరావు, ఆరిశెట్టి గోవిందరాజులు గేమ్స్ విజేతలకు కంపాస్ బాక్స్లు,టిఫిన్ బాక్సులు అందించారని హెచ్ ఎం ప్రసన్నలక్ష్మి తెలిపారు.

తహసీల్దార్‌కు వీడ్కోలు...

విశాలాంధ్ర-వై.రామవరం : ఎన్నికల విధుల్లో భాగంగా మండలానికి వచ్చిన వై.రామవరం తహసీల్దార్ నాగరాజు ఏలూరు జిల్లా నిడమ్రుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.తన విధులకు ఎంతగానో సహకరించిన సిబ్బందికి తహసీల్దార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తాతారెడ్డి, వీఆర్వోలు వీఆర్ఏలు సర్వేయర్లు పాల్గొన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-పాడేరు : స్వాతంత్ర్య దినోత్సవం అనేది మనల్ని, మన చరిత్రతో అనుసంధానించే ఒక అందమైన సందర్భం. మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనక ఎంతోమంది ప్రాణదానం ఉందని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు తన నివాస గృహమందు కుమ్మరి పుట్టు గ్రామం అలాగే విజేత జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎన్డీఏ కూటమి నాయకులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనందాలు నిండుగా సాగే జెండా పండగ మన దేశ సమత, మమతలకు నిదర్శనమాన్నారు. సమరయోధుల త్యాగ ఫలం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమాలకు పాటుపడి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుద్దామని, శాంతి సామరస్యాలతో మెలుగుతూ మువన్నెల పతాకంలా కలిసి మెలిసి ఉందాం" అని అమే పేర్కొన్నారు.ఎంతోమంది భరతమాత బిడ్డలు తమ ఆయువును త్యాగం చేసి భరతమాతకు స్వేచ్ఛను అందించారు. ప్రతి ఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారీ ఆ త్యాగధనులను అందరం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిందే నన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్రా విజయరాణి, దప్పోడి వెంకటరమణ, గంగపూజ శివకుమార్, మతే బుజ్జన్న, బాలకృష్ణ, బుద్ధ జ్యోతి కిరణ్, కోటి బాబు, బస్సింగి శ్రీనివాసరావు, వర్తన కోటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : దేశంలో ఎన్నికలకు ఈవిఎం లను

వినియోగిస్తున్నారని వీటిపై సామాన్య ప్రజలు మొదలుకొని మేధావుల వరకు అందరకీ అనుమానాలు ఉన్నందున బ్యాలెట్ పేపరు ని వినియోగించాలని మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం తన కార్యాలయం లో జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికలలో ఈవిఎం లను వినియోగించడాన్ని మెజారిటీ రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. అభివృద్ధి చెందిన బ్రిటన్,అమెరికా దేశాలలో కూడా బ్యాలెట్ పేపర్ ను వినయోగిస్తుంటే భారతదేశంలో ఈవిఎం లను వినియోగించడం వలన పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఈవిఎం ల పనితీరు పై వచ్చిన అనుమానాలు గతంలో ఎన్నడూ రాలేదన్నారు.2019 ఎన్నికలలో ఓడిపోయినప్పుడు చంద్రబాబు నాయుడు కూడా ఈవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారన్నారు. అలాగే సరిహద్దు దేశాల వైఖరి చూస్తుంటే భారతదేశ విదేశాంగ విధానంలో లోపాలు ఉన్నాయని స్పష్టమవుతుందన్నారు. విదేశాంగ విధానాలలో ఉన్న లోపాలను కేంద్రప్రభుత్వం సరిదిద్దుకోవాలన్నారు. హామీలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా చంద్రబాబు పాలన కొనసాగుతుందన్నారు.మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టో ను ఖురాన్, బైబిల్, భగవద్గీతగా భావించేవారన్నారు.నేడు చంద్రబాబు హామీలు గుర్తుచేస్తుంటే నేనెక్కడ అన్నానని తిరిగి ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు గిరి.రఘు,గొర్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : పిల్లలు పెద్దలు భారత్ మాతాకీ జై అంటూ

విద్యార్థినీ విద్యార్థులు భరతమాత మువ్వలు ఎన్నల జెండా పట్టుకొని డిగ్రీ కాలేజ్ నుండి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రమణారెడ్డి, హిందూ ధర్మ రక్షణ సమితి కార్యకర్తలు ఎర్రం కాశి, కోట్ల సూర్య ప్రకాశ్, నరెడ్ల అయ్యప్ప,జనసేన నాయకులు పయ్యాల నాగేశ్వరరావు, తీగల రవి వందల సంఖ్యలో చింతూరు యువతి యువకులు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం అటవీ శాఖ కార్యాలయం వెలుగు కార్యాలయం సచివాలయాలు పాఠశాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన, అసువులు బాసిన అమరవీరులను దేశ నాయకులను వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం : మండలంలో గురువారం స్వాతంత్ర

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆనందరావు, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్‌రావు, సచివాలయం, యార్లగడ్డ, పనసాలపాలెం, దాలిపాడు, కోట, ఆశ్రమ, ఎంపీపీ పాఠశాలలు, పి.యఱ్ఱగొండ గురుకుల కళాశాల, ఏకలవ్య పాఠశాల, ఆసుపత్రులలోజాతీయ జండాలు ఆవిష్కరించారు. విద్యార్దులకు బహుమతులు అందచేశారు.కార్యక్రమాల్లో ఎంపీడీవో బాప న్న దొర, ఏపీఓ సాయిబాబా, శివకుమార్, జడ్పిటిసి వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పార్వతీపురం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో నిర్వహించిన వేడుకలలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా కూనిశెట్టి ఈశ్వరరావు కి పురస్కారం లభించింది. జోగింపేట అంబేద్కర్ గురుకులం లో గడిచిన రెండు సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించిన ఈశ్వరరావు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి. సంధ్యారాణి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతులమీదుగా గురువారం ప్రశంసా పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, సిబ్బందితో పాలు పలువురు అభినందించారు.

జిమాడుగుల : మండలంలో పలువురు ఉద్యోగులకు

స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నేపథ్యంలో పలువురు ఉద్యోగస్తులకు పురస్కారాలు దక్కాయి. వివిధ శాఖలలో ఉన్నత సేవలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ లు సంయుక్తంగా అవార్డులను అందజేశారు. మండలంలో ఈ అవార్డ్స్ అందుకున్న వారిలో పి గౌరీ శంకర్ సీనియర్ అసిస్టెంట్ మండల పరిషత్ కార్యాలయం, శ్రీనుబాబు వీఆర్వో, గణపతి నాయుడు ,దివాకర్, టి మీనాక్షి, (%ణూ%)సచివాల సిబ్బంది కాగా కోఆర్డినేటర్ జె .రామ నాయుడుకు ఈ అవార్డు దక్కాయి. ఈ అవార్డ్ తో మాపై మరింత పని బాధ్యతలు పెరగాయని వారు అన్నారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి మరింత ఉత్తమమైన సేవలు అందిస్తామని వారు తెలిపారు.

గరుగుబిల్లి : ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా నాడు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారికి త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచు కోవాలని మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు, అన్నారు. ఆగస్టు 15 సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ రామారావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు, మాట్లాడారు. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎందరో మహాను భావుల త్యాగఫలమని పేర్కొ న్నారు. వారి త్యాగఫలాలను ఎల్ల వేళలా గుర్తుంచుకోవాలని తెలి పారు. ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ కలిశెట్టి ఇందు మతి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి పైడితల్లి, ఎవో నాలి అర్జునరావు, ఇఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు, ఎంఈఓ నగిరెడ్డి నాగభూషణరావు, ఏపిఓ మండల గౌరీనాథ్, రౌతు రామినాయుడు, ఎన్ కులశేఖర్, గులిపల్లి ప్రవీణ్ కుమార్, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల, దాకోజు తది తరులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : మండల పరిధిలోని నాగూరు గ్రామ

సచివాలయంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచా యతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష పతా కావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ఎందరో త్యాగ దనుల ఫలితం వల్లే స్వాతం త్ర్యం వచ్చిందన్నారు. అదే విధంగా భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం వల్ల చాలామంది పడుతున్న బాధలు మరియు అన్యాయాలను చూసి మహాత్మాగాంధీ ఒక అహింస ఉద్యమాన్ని ప్రారంభించా రన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ సంధ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి అచ్యుతరావు, అక్కేన వెంకటనాయుడు, తదితర లు పాల్గొన్నారు.

వి.ఆర్. పురం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆశావర్కర్ ఉంగుటూరు అలివేలు సహకారంతో వద్దిగూడెం పంచాయతీలోని

వద్దిగూడెం, వి.ఆర్.పురం గ్రామాల గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు బియ్యం, కూరగాయలు, గుడ్లు నూనె, పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి వాళ్ళ, రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు తోచిన సహాయం చేయాలని భావించిన ఉంగుటూరి అలువేలు కు జనసేన పార్టీ నాయకుల తోడ్పాటుతో ఈ పంపిణీ చేయండం జరిగిందని, ప్రతీ సంవత్సరం ఏదో విధంగా గర్భిణీ లకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల రాణి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, యూత్ నాయకులు ముంజపు సాయిరాం,ముత్యాల దుర్గాప్రసాద్,ముత్యాల నవీన్, కర్నాటి రాంబాబు,పెట్ట శంకర్,శివగిరి అనిల్,ఆశా వర్కర్లు ముత్యాల మౌనిక, బాగుల మంజు భార్గవి గర్భిణీ బాలింత స్త్రీ లు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ గురువారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో

జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలను పంచి పెట్టారు. ముందుగా ఐటిడి ఏ ప్రాంగణంలో ఉన్న అల్లూరి సీతా రామ రాజు, గాం మల్లుదొర, భగవాన్ బిర్సా ముండా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి. ఎస్. ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, డి.ఆర్.డి.ఏ పిడి వి.మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం రాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, అసిస్టెంట్ అకౌంట్సు అధికారి శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలో మండల ప్రజా పరిషత్ ఆవరణములో కుమారి సార్ల లలిత కుమారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె

మాట్లాడుతూ ఎందరో త్యాగ వీరులు మన దేశం పట్ల ప్రాణాలు త్యాగం చేసి బ్రిటీష్ పరిపాలన అంతం చేసి మనకి ఈరోజు స్వాతంత్ర పండుగను అందజేశారని, సమరయోధులకు ప్రపంచ యావత్తు గుర్తు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి సర్పంచ్ కొండ జాకబ్, జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, పరిపాలనాధికారి శ్రీమతి పి.జయంతి, ఏబీపీ కుమారి యం.మనస్విని, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబంది పాల్గొన్నారు. అదేవిధంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ బాలాజీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సీఐ రుద్రరాజు భీమరాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరించడం. అదేవిధంగా గిరిజన గురుకుల బాలుర పాఠశాల యందు ప్రిన్సిపాల్ శ్రీమతి సత్యవేణి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగురవేయడం జరిగింది. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాలలో స్పెషల్ ఆఫీసర్ మయూరి లక్ష్మి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా మండలంలో వివిధ పాఠశాలలు, సచివాలయంలో మరియు పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి జిల్లా మరియు నియోజకవర్గ ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. జిల్లా స్థాయి లో ఉత్తమ సేవా పురస్కార సేవలకు రెండవసారి మండల ఎంపీడీవో ఏ వీర కిషోర్ కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా సున్నంపాడు పంచాయితీ కార్యదర్శి శ్రీమతి ఏ.దేవిశ్రీ శబరి, సున్నంపాడు సచివాలయ కరెంట్ లైన్ మెన్ కే రామయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా డివిజనల్ స్థాయిలో డి.వి.కోట పంచాయితీ కార్యదర్శి శ్రీమతి ఏ.సురేఖ మరియు చవిడికోట డిజిటల్ అసిస్టెంట్ సార్ల శివరామ ప్రసాద్ రెడ్డి అవార్డులు అందుకున్నారు. మరియు మారేడుమిల్లి కాంట్ కాంట్రాక్ట్ లైన్మెన్ మొట్టం నీలన్న దొర డివిజన్ స్థాయిలో ఉత్తమ సేవ పురస్కారాలు తీసుకోవడం జరిగింది.

వీరఘట్టం : మండలంలోని రేగులపాడు గ్రామంలో కేజీబీవీకు పాఠశాలగా గుర్తింపు రావడంతో గురువారం మంగళగిరిలోనే 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల

మీదుగా కేజీబీవీ ఎస్ఓ ఐ ప్రమీలకు అవార్డు ప్రధానం చేశారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలతోపాటు,పాఠశాలల నిర్వహణ,మొక్కలు నాటే,తదితర అంశాలపై ఉత్తమ పాఠశాలగా గుర్తించినట్లు ఆమె తెలిపారు.

కూనవరం : మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పంచాయతీ సెక్రటరీ సురేష్ కుమార్, సర్పంచ్ హేమంత్ గాంధీ, గ్రామ పెద్దలు శాలువాలను కప్పి మెమెంటో బహూకరించి సత్కరించారు. అనంతరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీని సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు శాలువా కప్పి సత్కరించారు. వరదల కారణంగా పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హేమంత్ జండా ఎగరవేశారు. సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మారేడుమిల్లి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సందర్భంగా మండలంలో క్రాప్ జోన్ ఆగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు పుస్తకాలు మరియు వివిధ వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మారేడుమిల్లి మండలంలో పాములేరు పంచాయితీ కుట్రవాడ గ్రామం లో మారేడుమిల్లి పంచాయితీ కూడూరూ స్కూల్స్ నందు మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు నోట్ బుక్స్ పెన్ను, పెన్సిల్ రబ్బరు ఒకటి నుండి రెండు తరగతి పిల్లలకు బోజనపు కంచాలు క్రాప్ జోన్ అగ్రో ఫారెస్టు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి అదేశాల మేరకు డైరెక్టర్ రమేష్ , సూపర్ వైజర్ శ్రీ దర్శా ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి మండల కోఆర్డినేటర్ గరిడె బాబూరావు,వైరామవరం,గంగవరం, దేవీ పట్నం మండల కోఆర్డినేటర్లు శ్రీమతి డి అన్నపూర్ణ , ఎమ్ నవీన్ చంద్ర,చి హేచ్ శంకర్ ప్రసాద్ రెడ్డి.ఫీల్డ్ అసిస్టెంట్స్ కె వీరపురెడ్డి ఎమ్ అబ్బాయి రెడ్డి పాల్గొన్నారు.

దుంబ్రిగుడ : మండలంలోని కొల్లాపూటు గ్రామ పంచాయితీ

పరిధి గల బూసివలస సచివాలయం కేంద్రంలో స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి సెక్రటరీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. గ్రామ పెద్ద చేతులమీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. భీమన్న, వార్డు సభ్యులు సుందర్, లింగు, కొండలరావు, జగబంధు, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సింహాచలం, వి ఆర్ పి రాంబాబు, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నాయకులు లచ్చన్న, నాగేశ్వరరావు, భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట : గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్

కార్యాలయములో జాతీయ పతాకమును మండల పరిషత్ అధ్యక్షురాలు గుడివాడ నాగమణి ఎగురవేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయములో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పోలీస్ స్టేషన్‌లో, వివిధ కళాశాలలో, పాఠశాలలోనూ, కార్యాలయాలలోనూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అలజంగి రవికుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏవో భానుమూర్తి, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు : గ్రామ సచివాలయం కార్యదర్శి తిరుపతిరావు

జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పంచాయతీ సర్పంచ్ నడిగట్ల రాజు వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా దారకొండ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ స్కూలలో పిల్లలిసే జానపద నృత్యాలు ప్రదర్శించారు. వివిధ క్రీడారంగంలో విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ చేతులమీదుగా గ్రామ పెద్దలు చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, సిపిఐ నాయకులు సుంకరి విష్ణుమూర్తి, పిల్లా బుజ్జి, టీడిపి నాయకులు తగ్గి బంగార్రాజు, రామయ్య, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు : గూడెంకొత్త వీధి మండలం దారకొండ ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు సేవలను అభినందిస్తూ భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసింది. శ్రీకాకుళంకు చెందిన భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వైద్యులకు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి ఈ అరుదైన పురస్కారం లభించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక నివాసం ఉంటూ అన్నివేళల ఆదివాసీ రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలందిస్తున్న అత్యుత్తమ వైద్యాధికారిగా భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గుర్తించింది. ఈ మేరకు భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్ పర్సన్ పూర్ణ చందర్ సాహూ వైద్యాధికారి హిమబిందుకి ఉత్తమ సేవా పురస్కార ప్రశంస పత్రాన్ని పోస్టల్ ద్వారా పంపించారు. ఈ ప్రశంస పత్రాన్ని గురువారం వైద్యాధికారి అందుకున్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న వైద్యాధికారిని వైద్య సిబ్బంది, స్థానిక గిరిజనులు అభినందించారు.

కురుపాం : కురుపాంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ ఆకుల మురళీకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ లకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.ఈసందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వారిని ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

చింతపల్లి :సేవా పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల

సంతోషంగా ఉందని స్థానిక అదనపు ఎస్సై వెంకటరమణ అన్నారు. తనకు వృత్తి పట్ల ఉన్న నిబద్ధతకు ఈ పురస్కారం రావడం జరిగిందని, తన సేవలను గుర్తించిన తమ శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించడం వల్లనే ఈ పురస్కారం లభించినట్లు తాను భావిస్తున్నానన్నారు. ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావంతో ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తే అధికారులు, ప్రభుత్వం గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

అనంతగిరి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి

శ్రీమతిశెట్టి నీలవేణి ఎంపిడిఓ వి.నగేష్ అనంతగిరి సచివాలయంలో సర్పంచ్ సోమెల రూతు, సెక్రటరీ ఎస్.బాలకృష్ణ అనంతగిరి పి.హెచ్.సిలో డాక్టర్ జ్ఞానేశ్వరి లక్ష్మిపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కే వెంకట నారాయణ పాఠశాల కమిటీ చైర్మన్ జన్ని అప్పారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ భారతదేశంలో వ్యాపార నిమిత్తం వచ్చిన తెల్లదొరలు స్వాతంత్ర్యం రాక ముందు 250 సంవత్సరాల కిందట వ్యాపారంతో పాటు మన దేశా పరిపాలనను వాళ్ళ ఆదీనంలో తీసుకుని భారతీయులను బానిసలుగా చేస్తూ భారత దేశ సంపదను కొల్లగొడుతూ భారత దేశా సంపదను బ్రిటిష్ వారు రైల్వే మార్గము ద్వారా సముద్ర మార్గము ద్వారా వారి వారి దేశాలకు తరలించుకుపోయి భారత దేశాన్ని పేదరిక దేశాంగా మార్చారు. భాలతియులు అందరూ ఒక్క తాటిపై వచ్చి బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి అనేక ఉద్యమాలతో పాటు క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించి ఎంతోమంది స్వాతంత్ర్య సమర యోధులు అతివాదులు, మితవాదులు తిరగు బాటు చేసి 1947 ఆగష్టు 15 న మన స్వాతంత్ర్యాన్ని సాదించి పెట్టారు. ఆనాటి నుండి భారతీయులు ఎంతో కష్టపడి అనేక రంగాల్లో రాణించి వర్ధమాన దేశాల్లో భారతదేశం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాంగా ప్రగతి పథంలో నడుస్తుంది.

జై జవాన్ జై కిసాన్ దేశానికి వెన్నెముకగా ఉండి దేశా సరిహద్దుల్లో పోలీస్,మిలాట్రి, ఆర్మీ సైన్యాలు దేశా నలుమూలల్లో కాపాలకాస్తు దేశాన్ని దేశా ప్రజలను రక్షిస్తున్నారు. దేశాన్ని కి అన్నం పెట్టే రైతన్న దేశ ప్రభుత్వం నడిపిస్తున్నారు. డాక్టర్లు దేశా ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ళవలసిన బాధ్యత మన అందరిపైనా ఉన్నది మనం కూడా స్వాతంత్ర్య సమర యోధుల అడుగు జాడల్లో నడుస్తూ ముందు అడుగు వేయాలని కోరుతున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో అనంతగిరి ఎమ్.ఇ.ఓ కె.బాలాజ ఏ టీ డబ్ల్యూ ఓ కూడా వెంకటరమణ, మండల పరిషత్ కార్యాలయం సుపరిండెంట్ లక్ష్మీనారాయణ గిరిజన సంఘం నాయకులు సోమీల నాగులువ ఏఎస్ఐ సిహెచ్ వెంకట్రావు పోలీస్ సిబ్బంది అనంతగిరి సచివాలయ సెక్రెటరీ బాలకృష్ణ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ దీప్తి దివ్య సన్యాసమ్మ వెటర్నరీ అసిస్టెంట్ రవికుమార్ నరాజీ సురేష్ బాబు బిఎస్సి సిబ్బంది బాలమ్మ గౌరీ లక్ష్మణరావు ఎం పి హెచ్ ఓ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నరు.

ఎటపాక : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని

స్థానిక ఎటపాక లోని గన్నవరం గల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ జెండాను చేశారు.స్వాతంత్ర పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది...అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ అందించడం జరిగింది...ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయురాలు గొంది రాధ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్త విజయకుమారి, విద్యార్థుల తల్లి తండ్రులు ఎస్కే సబీర్, దుర్గాప్రసాద్, జయమ్మ, ముత్యాలు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.